క్లుప్తంగా

పెద్దిరెడ్డిని కలిసిన నేతలు



కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బుధవారం వెంకటగిరి వైఎస్సార్‌సీపీ నేత కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, రూరల్ నాయకులు తంబిరెడ్డి శివారెడ్డి, రీజనల్ పరిశీలకులు ఎమ్మార్సీ రెడ్డి, నియోకవర్గ పరిశీలకులు కొండవలూరు ధనుంజయరెడ్డి కలిశారు. మంత్రి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. అమ్మపాళెం సర్పంచ్ తుమ్మార్ మస్తాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ సిద్ధవరం కుమార్, నాయకులు గిరిధర్‌రెడ్డి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయండి



మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన గూడూరు వైఎస్సార్‌సీపీ నాయకులు

గూడూరు రూరల్ : గూడూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ మూడోసారి విజయానికి కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. ఆయనను బుధవారం గూడూరుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపతిలో కలిశారు. గూడూరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, ప్రచార కార్యక్రమాలపై వివరించారు. మంత్రి మాట్లాడుతూ మనస్పర్థలు, అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ఎంఆర్‌సీరెడ్డి, చేవూరు విజయమోహన్‌రెడ్డి, కోడూరు మీరారెడ్డి, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి, బత్తల రాజేష్, పాలేటి గోపాల్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ సారథికి మరోసారి పట్టంకట్టండి



ప్రచారం చేస్తున్న డాక్టర్ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన బుధవారం గూడూరు పట్టణంలోని 13వ వార్డు శివాలయంవీధి, మసీదువీధి, బ్రాహ్మణవీధి, పూలతోట ప్రాంతాల్లో ప్రచారం చేవారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, బత్తిని విజయకుమార్, ఎంపీపీ బూదూరు గురవయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ చైర్మన్ కొట్టు ఉదయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు షంషీర్, తాళ్లూరు శ్రీనివాసులు, కృష్ణప్రసాద్‌రెడ్డి, చల్లా శ్యామ్‌కుమార్, అజీజ్‌ఖాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

గూడూరు రూరల్ : ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నేతలు చేపట్టే ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతోందన్నారు. ఈ క్రమంలో అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వచ్చేటప్పుడు వారు చేపట్టే ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. వారు వచ్చే మార్గాన్ని కచ్చితంగా తెలియజేయాలన్నారు. నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ర్యాలీలను నిలిపి వేయాలని, కేంద్రంలోకి ఐదుగురిని మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. ఎన్నికల నియమావళిని పాటించి పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

రాపూరు: అప్రమత్తతతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని రాపూరు అగ్నిమాపక అధికారి కుప్పయ్య తెలిపారు. అగ్నిప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక పెట్రోల్ బంకు, గ్యాస్ గొడన్లలో సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

కండలేరులో 7.636 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 7.636 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జనంలోనే.. జనంతోనే నేదురుమల్లి



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి పూలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు



తన బిడ్డను గెలిపించాలని ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు నిరంతరం జనంలో తిరుగుతూ వారితో మమేకం అవుతున్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా నియోజకవర్గ సమన్వయకర్తగా 16 నెలల క్రితం నుంచే గడప గడపకూ వెళ్లారు. వారి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో మరింతగా ప్రజల్లో తిరుగుతూ తాము గతంలో చేసిన మంచిని, చేయబోయే పనులను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. వారికి ప్రజలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బ్రహ్మరథం పడుతున్నారు.

– వెంకటగిరి(సైదాపురం)

- 16 నెలల క్రితమే గడప గడపకూ మన ప్రభుత్వం చేపట్టిన రామ్‌కుమార్‌రెడ్డి
- ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న వైనం
- తన బిడ్డను దీవించాలని తల్లి వేడుకోలు

వెంకటగిరి నియోజకవర్గంలో రాపూరు, సైదాపురం, కలువాయి, డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాలు ఉన్నాయి. ఇక్కడ 2019 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఆనం రామనారాయణరెడ్డి తన స్వార్థ ప్రయోజనాలను చూసుకుని ప్రజల కష్టాల గురించి పట్టించుకోలేదు. టీడీపీతో కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తిపడి అభివృద్ధి పనులను అడ్డుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను పక్కన పెట్టారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సమన్వయకర్తగా నియమించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాటి నుంచి నేదురుమల్లి ప్రజల్లో ఉంటూ వారితో మమేకమయ్యారు. వారి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ వచ్చారు. ప్రధానంగా వెంకటగిరి ప్రజల ఆరాధ్య దైవం గ్రామశక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించేలా కృషిచేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదురోజుల పాటు జాతరను నిర్వహించి సామాన్య భక్తులకు కూడా అమ్మవారి దర్శనం కల్పించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారికి వెంటనే అందేలా చూశారు.

పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

గత ఏడాది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరికి వచ్చేలా కృషి చేవారు. నేతన్న నేస్తం 5వ విడత నిధులు వెంకటగిరిలోనే విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరికి వరాల జల్లు కూడా కురిపించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వెంకటగిరి పట్టణంలోని ప్రతి సచివాలయానికి రూ.50 లక్షల నిధులు విడుదల చేయించారు. ఎన్నికల షెడ్యూలు రాకముందే 82 వేల కుటుంబాలతో మమేకమయ్యారు. అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలను పూర్తి చేయించి 1008 మంది లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేయించారు. జగనన్న కాలనీ ఎదురుగా 110 ఎకరాల్లో నగర వనం ఏర్పాటు చేయించారు. దేశంలో 3వ స్థానంలో ఉన్న ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ) అభివృద్ధికి, భవనాల మరమ్మతులకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ప్రజలతో మమేకమైన కుటుంబ సభ్యులు

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి ఆయన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గ్రామాల బాట పట్టారు. వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రతి గడపకూ వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడంతోపాటు గతంలో తాము చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. తన బిడ్డను గెలిపించాలని, అందుబాటులో ఉండి సేవ చేస్తారని హామీ ఇస్తున్నారు. నమ్మకమే నేదురుమల్లి కుటుంబం అనే నినాదంతో నేదురుమల్లి విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే నేదురుమల్లి రెండు సార్లు నియోజకవర్గ వ్యాప్తంగా సందర్శించి ప్రజల ముగింటకు వెళ్లారు.

పెరుగుతున్న ఆదరణ

వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రోజురోజుకు ఆయనకు ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోంది. గతంలో కన్నా భిన్నంగా ప్రతి ఒక్కరినీ కలుసుకుంటూ... కలుపుకుంటూ... ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా నేదురుమల్లికి పుష్పాలు, బాణసంచా పేలుళ్లు, మేళతాళాలతో ఘన స్వాగతం లభిస్తోంది.



వృద్ధుడి సమస్య తెలుసుకుంటున్న నేదురుమల్లి

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు



సైదాపురం : ఎన్నికల ముందు చంద్రబాబు చేసే మోసాలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం లింగసముద్రం గ్రామంలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వరప్రసాద్, వెంకటసుబ్బరాజు, శివశంకర్‌రాజు, ఎల్లమ్మరాజు, వెంకటసుబ్బరాజు, దాసరిరాజు, రామకృష్ణమ్మరాజు, ఏటూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



గూడలి గిరిజన కాలనీలో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్, నాయకులు

కోట: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన బుధవారం గూడలి, తిన్నెలపూడి, లక్ష్మక్కకండ్రిగ, వెంకన్నపాళెంలో ప్రచారం చేశారు. అయనకు గూడలిలో నాయకులు షనీల్‌రెడ్డి, విజయసారథిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తిన్నెలపూడిలో సురేంద్రరెడ్డి, సుధారెడ్డి, వెంకన్నపాళెంలో వలిపి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ఇంటి వద్దకే పాలన అందించినట్టు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా పథకాలు అమలు చేసినట్టు వివరించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు పేదల కోసం ఒక్క పథకమైనా అమలు చేశారా అని నిలదీశారు. చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ కష్టాలు తెచ్చుకున్నట్లేనన్నారు. కరువు వచ్చి గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. సంక్షేమ పాలన కోసం మళ్లీ జగనన్న సీఎం కావాలన్నారు. గూడలిలో స్థానిక టీడీపీ నాయకుడు కల్యాణ్, వార్డు సభ్యుడు మస్తానయ్య మేరిగ మురళీధర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ మొబీన్, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి పాల్గొన్నారు.



గూడలిలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మేరిగ మురళీధర్, నాయకులు

నేటి నుంచి చిల్లకూరులో మేరిగ ప్రచారం

చిల్లకూరు : వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ గురువారం నుంచి చిల్లకూరు మండలంలో ప్రచారం చేయనున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ యద్దల మధుసూదన్‌రెడ్డి తెలిపారు. చింతవరం సమీపంలో ఉన్న చెన్నై మడుగు నుంచి 1000 బైక్‌లతో భారీ ర్యాలీ చేస్తామన్నారు. లు తమ్మినపట్నంలోని కోదండరామస్వామి ఆలయంలో పూజలు చేసి ఏరూరు, పొన్నవోలు, చింతవరం పంచాయతీల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు.

నేటి నుంచి నామినేషన్లు

గూడూరు రూరల్/సూళ్లూరుపేట : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గూడూరు, సూళ్లూరుపేట అసెంబ్లీ స్థానాలకు గురువారం నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్టు రిటర్నింగ్ అధికారులు ఎం.కిరణ్‌కుమార్, ఆర్ చంద్ర ముని తెలిపారు. వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. 26న స్క్రూటినీ, 29న విత్‌డ్రా, మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటాయని తెలిపారు. జూన్ 6వ తేదీకి ఎన్నికల కోడ్ ముగుస్తుందని తెలిపారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల అవతలి వరకే ర్యాలీలకు అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థితో కలిపి ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తామన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. సూళ్లూరు పేట తహసీల్దార్ కార్యాలయాన్ని నామినేషన్ కేంద్రంగా ఏర్పాటుచేసినట్టు పేర్కొన్నారు.

ఓటర్లను చైతన్య పరచాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాద్‌రావు

పెళ్లకూరు: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లను చైతన్య పరిచేలా ఆయా గ్రామాల బీఎల్‌వోలు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రసాద్‌రావు సూచించారు. బుధవా రం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎంఈఓ శంకరయ్య, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, ఆర్‌ఐ సంతోషినిబాయి, ఏఈలు ప్రకాష్, మహేష్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



పెనుబర్తిలో ప్రచారంలో పాల్గొన్న నేదురుమల్లి, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పాపకన్ను మధురెడ్డి

- చంద్రబాబు, ప్యాకేజి స్టార్లను నమ్మొద్దు
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆయన బుధవారం రాపూరు మండలం తెగచర్ల, గోనుపల్లి, పెనుబర్తి, ఆకలివలస, గుండవోలు, ఏపూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి సీఎం జగనన్న అని తెలిపారు. చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టేనన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆనం రామనారాయణరెడ్డి ప్యాకేజీలకు అమ్ముడుపోయినట్టు దుయ్యబట్టారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు వలంటీర్లు ఇంటికి వచ్చి పెన్షన్ ఇస్తుంటే జీర్ణించుకోలేని చంద్రబాబు వలంటీర్లను దూరం చేశారని తెలిపారు. మళ్లీ వలంటీర్లు ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా గురుమూర్తి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాపూరు మండలం వైఎస్సార్‌సీపీ కంచుకోటని తెలిపారు. ఈ ఎన్నికల్లో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి 10 వేల ఓట్లు మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, ఎంపీటీసీ రేవూరు రామచంద్రయ్య, బుజ్జిరెడ్డి, శ్రీలక్ష్మి డాక్టర్ ఖాదర్‌బాషా, బొడ్డు మధుసూదన్‌రెడ్డి, పెంచలస్వామి, కొండయ్య, నెల్లూరు శివకుమార్‌రెడ్డి, బండి తిరుపాల్‌రెడ్డి, లీలామోహన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



రాపూరు మండలంలో..

వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం



మాదన్నగారి పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

కలువాయి: వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం కలువాయి మండలం మాదన్నగారిపల్లిలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. జెడ్పీటీసీ అనిల్‌కుమార్ రెడ్డి నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తిరుపతి ఎంపీగా గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, నాయకులు కొమ్మి అంజయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: మండల కేంద్రమైన వాకాడులో బుధవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నేతలు నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, దువ్వూరు భార్గవ్‌రామ, నెల్లూరు పెంచలరెడ్డి, యల్లంటి భాస్కర్ రెడ్డి, వంశీరెడ్డి, జార్జీ తదితరులు పాల్గొన్నారు.



వాకాడులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

వెంకటగిరి రూరల్ : శ్రీరామనవమి వేడుకలను బుధవారం వెంకటగిరిలో ఘనంగా జరుపుకున్నారు. బంగారుపేట కోదండరామస్వామి ఆలయంలో సాయంత్రం గ్రామోత్సవం చేపట్టారు.

తడలో..

తడ: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వాడవాడలా రామనామ జపంతో భక్తులు పులకరించిపోయారు. చిన్నమాంబట్టులో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయం, తడ కండ్రిగలోని సీతారామాంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తడకండ్రిగలో నిప్పో పరిశ్రమ వారి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

వాకాడులో..

వాకాడు: మండలంలోని రామాలయాల్లో బుధవారం శ్రీరామ నవమిని ఘనంగా జరుపుకున్నారు. వాకాడులోని కోదండరామ స్వామి ఆలయంలో నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, ఉప సర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి పాల్గొన్నారు. బాలిరెడ్డిపాళెం పట్టాభి రామాలయంలో మూల విరాట్‌పై సూర్య కిరణాలు పడడంతో భక్తులు తన్మయత్వం చెందారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: జీలపాటూరు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. అలాగే పెళ్లకూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో కనులపండువగా నిర్వహించారు.

ఓజిలిలో..

ఓజిలి: భువనగిరిపాళెం, గుర్రంకొండ, చిలమానుచేను, వజ్జావారిపాళెం, రాచపాళెం, బట్లకనుపూరు గ్రామాల్లోని శ్రీరామమందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీరాముడిగా శ్రీవారి దర్శనం

రాపూరు: పెంచలకోనలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీవారి నిత్యకల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి స్నపన తిరుమంజనం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని కనుల పండువగా చేపట్టారు. రాత్రి శ్రీపెనుశిల లక్ష్మీ నరసింహస్వామి శ్రీరామ చంద్రుడిగా హనుమంత వాహనంపై దర్శమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.





హనుమంత వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు, స్వామి వారికి స్నపన తిరుమంజనం చేస్తున్న అర్చకులు

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: పట్టణంలోని రామమందిరం, రాజగోపాలపురంలోని లక్ష్మణ సమేత సీతారామాంజనేయస్వామి ఆలయం, సీతాకోదండరామ వీరాంజనేయస్వామి ఆలయం వద్ద స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా వాసవి కన్యకపరమేశ్వరి, శివాలయం, పిచ్చిరెడ్డితోపు వీధిలోని విజయగణపతి ఆలయాలలో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిచించి సీతారాముల కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

సాయిబాబా ఆలయాల్లో..

పట్టణంలోని బ్రాహ్మణవీధిలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో రాత్రి సాయిబాబా గంధోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నైకు చెందిన ఎంఎం నరేంద్రనాథ్, యమున దంపతుల ఆధ్వర్యంలో గంధాన్ని ఒంటెలు, గుర్రాలపై ఊరేగింపుగా హజరత్ అమీర్‌షావలి దర్గాకు తీసుకొచ్చి ఫాతేహాలు జరిపారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: పట్టణంలోని బాలాంజనేయస్వామి ఆలయంలో బుధవారం సీతారాములు కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని బ్రాహ్మణవీధిలోని రామాలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు.

బాలాయపల్లి(సైదాపురం) : మండలంలోని బాలాయపల్లి, జయంపు, మన్నూరు, వెంగమాంపురం, అలిమిలి, కయ్యూరు తదితర గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజనలు చేశారు.

సైదాపురంలో ..

సైదాపురం: మండలంలోని తురిమెర్ల, తలుపూరు, సైదాపురం, గిద్దలూరు, పెరుమాళ్లపాడు గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. సైదాపురం తూర్పువీధి వీధిలో స్వామిని ఉరేగించారు. తురిమెర్ల, గిద్దలూరు, తలుపూరు, ఆర్‌వైజీపాళెం గ్రామాల్లోని రామాలయాల్లో స్వామికి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

తమ్మినపట్నంలో..

చిల్లకూరు : మండలంలోని తమ్మినపట్నంలో వెలసిన కోదండరామస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను వేదికపై కొలువుదీర్చి కల్యాణం చేశారు. కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులు, ఆలయ ట్రస్టుబోర్డు చైర్‌పర్సన్ ఎర్రటిపల్లి పృథ్వీరెడ్డి సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. విజయవాడకు చెందిన నూరి కోదండరామ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రటిపల్లి జానకిరామిరెడ్డి, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు, ఈఓ జానకమ్మ, ముత్యాలమ్మ ఆలయ ఈవో నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

గూడూరులో...

గూడూరు రూరల్ : శ్రీరామ నవమి వేడుకలను బుధవారం గూడూరులో ఘనంగా జరుపుకున్నారు. సాయినగర్‌లోని సాయిబాబా ఆలయంలో సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ జనార్ధనరెడ్డి, రోహిణి, శ్రీకంఠి రామ్మోహన్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.